# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY

www.udyamakeratam.com



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

**రిపోర్టర్లు కావలెను**

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెయిల్‌కు తమ బయోడేటాను పంపగలరు.

**సెల్: 9030717172**

E-mail: udyamakeratamtelugudaily@gmail.com



4.2.2025 మంగళవారం Tuesday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 270 | పేజీలు : 10 Pages : 10 | వెల: 5 RNI: TELTEL12329

Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy




## దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

- పరిశీలనలో ఉందన్న మంత్రి నితిన్ గడ్కరీ

02



## నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 తొలి సెషన్
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మలివిడత
- ఇంటర్ బోర్డు భారీ ఏర్పాట్లు

02



## ఈఏపీసెట్ ఖరారు

22 నుండి దరఖాస్తుల స్వీకరణ

ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు

మే 2 నుండి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్ష

02



## నేడు అసెంబ్లీ

# ప్రత్యేక సమావేశం

### ఎస్సీవర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చర్చ

- ఉదయం కేబినేట్ భేటీలో బీసీ నివేదికకు ఆమోదం
- అసెంబ్లీకి కేసీఆర్ రావాలన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3:** ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్

మిగతా 2 లో





## రాష్ట్రపతి ముర్ముపై అనుచిత వ్యాఖ్యలు

- సోనియాకు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

.. 2లో



## కేసీఆర్‌కు బిగ్‌షాక్

లీగల్ నోటీసులు పంపిన ఎఫ్‌వోఎఫ్‌పీటీ

అనర్హత వేటు వేయాలని డిమాండ్

02




## కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు

- వివరాలకు వచ్చిన అధికారులుపై కుక్కలను వదిలారు
- బీసీ రిజర్వేషన్లపై ప్రతి పార్టీ తమ వైఖరి స్పష్టంచేయాలి
- ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

తప్పుడు వార్తల వ్యాప్తి చేయడం బలహీన వర్గాలపై దాడే

02



## విభజన సమస్యలపై పరస్పరం చర్చించుకోవాలి

- ఇరు రాష్ట్రాల అధికారులకు హోంశాఖ సూచన

02



## జడ్పీ గెస్ట్‌హౌజ్‌కు కాంట్రాక్టర్ తాళం

- కాంట్రాక్ట్ బిల్లు 50 లక్షలు చెల్లించకపోవడంతో చర్యలు

02

## ఉప ఎన్నికలకు సిద్దం కండి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు
- కేటీఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం



హైదరాబాద్, ఫిబ్రవరి 3 : బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు.

మిగతా 3 లో



## కృత్రిమ మేధలో రాణించేలా ఏఐ వర్సిటీ

- ఏఐ అంటే హైదరాబాద్ స్ఫురించేలా చేస్తాం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

03

## కాంగ్రెస్‌లో పరిణామాలపై ఇప్పుడే చెప్పలేను

- సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తాః జగ్గారెడ్డి



02

## బీజేపీ అధ్యక్ష పదవిపై తర్జనభర్జన

ఎవరికి అప్పగించాలన్న దానిపై కుదరని ఏకాభిప్రాయం



03

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

### పరిశీలనలో ఉందన్న మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :** ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తీసుకుని వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇది చెక్ పెట్టనుందని తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. రోడ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. అయితే, దీనికి సంబంధించిన అదనపు వివరాలేవీ పంచుకోలేదు. ప్రస్తుతం మన రోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు. సోషల్‌మీడియాలో రోడ్లపై వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని గడ్కరీ హెచ్చరించారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై 60 శాతం ట్రాఫిక్‌కు కార్లే కారణమని పేర్కొన్నారు. కానీ, వాటిద్వారా వస్తున్న ఆదాయం 20-26 శాతం మాత్రమే ఉంటోందని చెప్పారు. దీనికితోడు గత పదేళ్లలో కొత్తగా టోల్ ఎ÷-లాజాలు పెరగడంతో పాటు, ఛార్జీలు పెరగడం కూడా ప్రజల్లో అసంతృప్తికి కారణమని వివరించారు. 2023-24లో టోల్ రూపంలో రూ.64,809.86 కోట్లు వసూలైందని కేంద్రమంత్రి తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 35 శాతం మేర పెరిగిందని చెప్పారు. 2020-21లో సగటున రోజుకు 37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది ఈ రికార్డును అధిగమిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు.

# డిప్యూటీ సీఎం భట్టితో బీసీ కమిషన్ సభ్యుల భేటీ


**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :** డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

# నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :** రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. ÷ూష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థియరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి. అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

# తెలంగాణ ఈఏపీసెట్ ఖరారు



**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి వెల్లడించింది. ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహించ నుంది. తెలంగాణ పీజీ ఈసెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మార్చి 17 నుంచి 19 వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించారు. జూన్ 16 నుంచి 19 వరకు పరీక్షలు జరగనున్నాయి.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం



మొదటి పేజీ తరువాయి

షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్‌లో ఉత్తమ్ కుమార్‌తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్దేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

## కులగణనలో పాల్గొనని వాళ్లు

# మళ్లీ వివరాలివ్వొచ్చు

### బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** రాష్ట్రంలో 96శాతం సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేశామని, సర్వేలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతోనే కులగణన సర్వే చేశామని చెప్పారు. సర్వేకు వెళ్లిన అధికారులపైకి కుక్కలను వదిలారని, సర్వే సజావుగా సాగనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని పొన్నం గుర్తు చేశారు. అప్పుడు సర్వేల్లో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్టు మంత్రి చెప్పారు. కులగణన సర్వేపై తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం అంటే అది బలహీనవర్గాలపై దాడే అవుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటామని మంత్రి చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కులగణన సమస్యను పరిష్కరించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రతి రాజకీయ పార్టీ స్టాండ్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సర్వే చేపట్టిన కేసీఆర్.. ఇప్పటి వరకు ఆ వివరాలను బయటపెట్టలేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశార. పదేండ్ల పాటు సమాచారాన్ని దాచిన ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంలో కవిత మాత్రమే వివరాలు ఇచ్చారని చెప్పారు. మిగతా ఎవరూ తమ వివరాలను సర్వే అధికారులకు వెల్లడించలేదని చెప్పారు.

# జడ్పీ గెస్ట్‌హౌజ్‌కు కాంట్రాక్టర్ తాళం

**రంగారెడ్డి,ఫిబ్రవరి 3:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పట్టణంలోని జడ్పీ అధిగృహంలో నడుస్తున్న తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేశారు. భవన నిర్మాణానికి సంబంధించిన బిల్లును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పట్టణంలోని జడ్పీ అతిగృహ భవనాన్ని దానయ్య అనే కాంట్రాక్టర్ నిర్మించారు. దానికోసం రూ.50 లక్షలు వెచ్చించారు. భవన నిర్మాణం పూర్తయి చాలాకాలం అవుతున్నప్పటికీ తనకు బిల్లు చెల్లించలేదని వాపోయారు. 'జెడ్పీ గెస్ట్‌హౌస్ భవన నిర్మాణానికి సంబంధించిన రూ.50 లక్షల బిల్లులు రావాల్సి ఉంది. ఎమ్మార్వో ఆఫీస్ శిథిలావస్థకు చేరుకోవడంతో జెడ్పీ గెస్ట్ హౌస్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని ఏఈ ఆదేశించారు. తీరా నిర్మాణం పూర్తయి చాలా రోజులు గడుస్తున్నా బిల్లుల విషయమై ఏఈ కానీ, ఇతర అధికారులు కానీ స్పందించడం లేదు. భవన నిర్మాణానికైన రూ.50 లక్షల అప్పుకు లక్షలకు లక్షలు మిత్తి అయింది. లక్షకు రూ.3 మిత్తి చొప్పున తీసుకొచ్చి కడుతున్నా. ఇదే ఆఫీస్‌లో నా 20 గుంటల భూమిని అమ్మి ఇక్కడే రిజిస్ట్రేషన్ చేయించా. వచ్చిన డబ్బుతో ఇక్కడే అప్పులు పంచాను. అయినా అప్పు తీరకపోవడంతో యంజాల్‌లో ఉన్న 120 గజాలు అమ్మాను. అయినప్పటికీ అప్పు తీరకపోవడంతో రుణాలు ఇచ్చినవాళ్లు ఇంటికొచ్చి గొడవ చేయడంతోపాటు తాళం పెట్టారు. ఆ బాధ ఏగలేక ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నించా. తలుపులు పలగొట్టి తన పిల్లలు రక్షించారు. ఐదు రోజులు దవాఖానలో చికిత్స తీసుకున్నా. ఉన్న భూమి పోయింది, ఎ÷-లాటు పోయింది. భార్యా పిల్లలకు, ఇంటికి దూరమైపోయిన. ఇప్పుడు కీసరలో రోజుకు రూ.800 కూలీకి కంప్రెషన్ బండి నడుపుకుంటూ బతుకున్నానని వాపోయారు. కాంట్రాక్టర్‌గా ఉన్న తాను రోజు కూలీగా మారిపోయాను' అని చెప్పారు.

# కేసీఆర్‌కు బిగ్‌షాక్

### లీగల్ నోటీసులు పంపిన ఎఫ్‌వోఎఫ్‌ఏటీ

### అనర్హత వేటు వేయాలని డిమాండ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :** బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హాజరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ సోమవారం ఈ నోటీసులు పంపింది. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాసన సభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

## సోనియాకు సభాహక్కుల

# ఉల్లంఘన నోటీసు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై భాజపా ఎంపీలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభోపన్యాసం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ అభ్యంతరకర పదాలు వాడారని ఆరోపించారు. సోనియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్రపతి గౌరవానికి భంగం వాటిల్లేవేనని అందులో పేర్కొన్నారు.'సోనియా గాంధీ వాడిన పదాలు రాష్ట్రపతి స్థాయి, గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయి. అటువంటి వ్యాఖ్యలు పార్లమెంటు సమావేశాల పవిత్రతను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాం' అని భాజపా ఎంపీలు పేర్కొన్నారు. ఈ అంశానికి ఉన్న తీవ్రత దృష్ట్యా.. వీటిని పరిగణనలోకి తీసుకొని సోనియా గాంధీపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం పూర్తయిన అనంతరం సోనియా గాంధీ మీడియాతో మాట్లాడారు. ప్రసంగం చివరకు వచ్చేసరికి రాష్ట్రపతి బాగా అలసిపోయారని, ఆమె మాట్లాడలేకపోయారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను భాజపా తప్పుబట్టింది. ఈ క్రమంలోనే సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చింది.

## విభజన సమస్యలపై పరస్పరం

# చర్చించుకోవాలి

### ఇరు రాష్ట్రాల అధికారులకు హోంశాఖ సూచన



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రలు ప ం స్ప ం ం సహకరించుకోవాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ సూచించారు. ఇరు రాష్ట్రాల అధికారులతో ఆయన సమావేశంలో ఇదే విషయం స్పష్టం చేశారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినా కొన్ని ముఖ్యమైన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాలపై ప్రధానంగా చర్చ జరిగినట్టు సమాచారం. దాదాపు రెండేళ్ల తర్వాత విభజన చట్టం అమలుపై హోంశాఖ లోతుగా సమీక్షించింది. సమన్వయంతో ఇరు రాష్ట్రాల సమస్యలు పరిష్కరించు కోవాలని హోంశాఖ సూచించింది. రెండు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులకు మద్దతు ఉంటుందని తెలిపింది. నిధుల పంపకాల్లో సమస్యలపై సానుకూల దృక్పథంతో ఉండాలని హోంశాఖ సూచించింది. తమకే ఎక్కువ కావాలని పట్టుబడితే ఇద్దరికీ నష్టం వస్తుందని చెప్పినట్టు సమాచారం. 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో న్యాయ సలహాలు తీసుకొని ముందుకెళ్లాలని అధికారులు నిర్ణయించారు. తదుపరి భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని హోంశాఖ కార్యదర్శి చెప్పినట్టు తెలిసింది.

## కాంగ్రెస్‌లో పరిణామాలపై

# ఇప్పుడే చెప్పలేను

### సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తాఐ జగ్గారెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :** తెలంగాణ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు మీటింగ్ పెట్టినట్టు వార్తలు వచ్చాయి.. కొన్ని విషయాలు ఇప్పుడే షేర్ చేయలేను.. సమయం సందర్భం వచ్చినప్పుడు చెప్తాను అన్నారు. పరిస్థితి చూస్తే ఇబ్బంది అనిపించినా బయటకు చెప్పలేనని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చెప్పినప్పటి నుంచి పార్టీ అంతర్గత విషయాలు మాట్లాడటం లేదు.. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు స్వేచ్ఛ ఎక్కువ ఉంటుంది.. ఇంపా÷-టç÷ంట్ అయితే, సీఎం జోక్యం చేసుకుంటారు అని ఆయన వెల్లడించారు. మంత్రులకు స్వేచ్ఛ ఇవ్వాలనే ఆలోచనతో సీఎం ఉన్నట్టు ఉంది.. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇలాంటి ఇబ్బందులు ఉంటాయి.. నేను నిర్ణయం తీసుకునే ప్రోటోకాల్ పరిధిలో లేను.. కేవలం పార్టీ పరిధిలో ఉన్నాను అని జగ్గారెడ్డి తేల్చి చెప్పారు.ఇక, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ కి కానీ, పీసీసీ చీఫ్ కి కానీ సలహాలు ఇచ్చే ప్రోటోకాల్ లో లేను అని జగ్గారెడ్డి తెలిపారు. ప్రభుత్వం బద్నాం కావొద్దు.. పార్టీ ఇబ్బంది పడొద్దు.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది మాకు.. ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి.. ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్నా.. పాలనతో పాటు ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యేలను ప్రభుత్వం కాన్ఫిడెన్స్ లోకి తీసుకోవాలి.. ఓడిపోయిన వాళ్ళను పార్టీ నాయకత్వం చూసుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com
మంగళవారం
4 ఫిబ్రవరి 2025


# ఉప ఎన్నికలకు సిద్ధం కండి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :** బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

# కృత్రిమ మేధలో రాణించేలా ఏఐ వర్సిటీ

- ఏఐ అంటే హైదరాబాద్ స్ఫురించేలా చేస్తాం
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :** తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్దిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

### అంగన్‌వాడీలకు కేంద్ర వాటా


## నిధులు పెంచాలి

### కేంద్రమంత్రిని కోరిన మంత్రి సీతక్క

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** తెలంగాణలోని అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలని కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని మంత్రి సీతక్క కోరారు. ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అన్నపూర్ణ దేని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సీతక్క వెంట తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్ ఉన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్ లకు రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో అమలుచేస్తున్న స్కీమ్ ల వివరాలు, ఖర్చు చేస్తున్న బ్జడెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరిన్ని పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఇచ్చే నిధులలో వాటా పెంచితే చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు మరిన్ని స్కీమ్ లు అమలు చేయొచ్చని సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాలామృతం, బాలామృతం ప్లస్, ఐసిడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే విధానాన్ని కేంద్ర మంత్రికి వివరించారు సీతక్క.

# 30 ఏళ్లుగా శాంతియుత ఉద్యమం చేశాం

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** తమ ఉద్యమంలో గత 30 ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా తమ ఉద్యమం సాగిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయన్నారు. తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని చెప్పారు. 'ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టాం. 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభ నిర్వహించాం. ఉద్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశాం. వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించాం.లక్షలమందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదు. ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు. అలా చేస్తే ఇన్నేళ్లు ఉద్యమం నిలబడేది కాదు. అస్తిత్వం కోసమే మా సాంస్కృతిక ప్రదర్శన. దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయం. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారు. దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తాం. గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తాం. గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా కార్యక్రమం ఉండబోతోంది.' అని మందకృష్ణ మాదిగ అన్నారు.


## ఫుట్‌పాత్‌పై జారిపడ్డ మేయర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ప్రమాదం తప్పింది. ఫుట్ పాత్ పై నడుస్తుండగా ఒక్కసారిగా కాలు బెనికి కిందపడిపోయారు. వెంటనే పక్కన ఉన్న వాళ్లు ఆమెను పైకి లేపారు. స్వల్ప గాయమైనట్లు మేయర్ వ్యక్తిగత సిబ్బంది తెలిపారు.అసలేం జరిగిందంటే.. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని పలు సుందరీకరణ పనులు ప్రారంభోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ లో చిల్డ్రన్ ప్లే పార్క్ ప్రారంభించారు. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ దగ్గర బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభోత్సవానికి వెళ్తూ నడుస్తుండగా ఒక్కసారిగా కింద పడిపోయారు.



# బీజేపీ అధ్యక్ష పదవిపై తర్జనభర్జన

### ఎవరికి అప్పగించాలన్న దానిపై కుదరని ఏకాభిప్రాయం



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :** తెలంగాణ కమల దళపతి నియామకం ఈ నెల 15 నాటికి పూర్తవుతుందని భాజపా వర్గాలు చెబుతున్నాయి. కిషన్ రెడ్డి స్థానంలో ఎవరికి పగ్గాలు అప్పగించాలన్న మీమాంసలో అధిష్టానం ఉంది. ఇప్పటికే అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ , రామచందర్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. పాత, కొత్త అనే విభేదాలు తలెత్తడంతో అధిష్ఠానం మధ్యేమార్గాన్ని అన్వేషిస్తున్నట్లు సమాచారం. దీంతో అధ్యక్ష పదవి కోసం తెరపైకి కొత్తపేర్లు వచ్చాయి. అనూహ్యంగా మురళీధర్ రావు, డీకే అరుణ పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరిలో ఒకరికి అధ్యక్ష పదవి దక్కితే బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్ర శాసనసభాపక్షనేతగా రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొనసాగుతున్నారు. అధ్యక్ష పదవి రెడ్డి లేదా వెలమకు దక్కితే బీసీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది కాబట్టి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని తెరపైకి తెచ్చింది. బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని భావిస్తోంది. ఈటల లేదా ధర్మపురి అర్వింద్‌లో ఒక్కరికి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ బీసీకి అధ్యక్ష పదవి దక్కితే వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రస్తావన లేనట్లేనని కాషాయ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

# బీజేపీ జిల్లాల అధ్యక్షుల నియామకం

- ఏడుగురు రెడ్డీలకు చాన్స్
- 15 మంది బీసీలకు అవకాశం
- వైశ్యులు ఇద్దరు, కమ్మ ఒకరు
- ఎస్సీలు ఇద్దరు, ఎస్టీలు నిల్
- ఒకే ఒక్క మహిళకు దక్కిన చాన్స్




**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 27 జిల్లాల అధ్యక్షుల ఎంపిక పూర్తయింది. మిగతా ఆరు జిల్లాల అధ్యక్షుల ఎన్నిక త్వరలోనే జరగనుంది. ఈ జిల్లాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో పెండింగ్ లో పెట్టినట్టు సమాచారం. 27 జిల్లాలకు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఏడుగురు ఉన్నారు. అలాగే వైశ్యులు ఇద్దరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒకరు ఉన్నారు. మొత్తంగా 10 మంది ఓసీలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయి. 15 మంది బీసీలకు ఈ సారి అవకాశం లభించింది. వీరిలో మున్నూరు కాపులు ఆరుగురు, గౌడ కులస్తులు నలుగురు, ఇతర బీసీలు ఐదుగురు ఉన్నారు. ఇద్దరు ఎస్సీలకు బీజేపీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పోస్టులు లభించగా.. ఎస్టీలకు అవకాశం ఇవ్వలేదు. మొత్తంగా 27 జిల్లాల అధ్యక్షుల్లో ఒక మహిళ ఉన్నారు. జనగామ చౌడ రమేష్, ఆసిఫాబాద్ శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డి నీలం చిన్న రాజులు, ములుగు బలరాం, మహబూబ్ నగర్ శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల యాదగిరి బాబు, మంచిర్యాల వెంకటేశ్వర్లు గౌడ్ పెద్దపల్లి సంజీవరెడ్డి ,ఆదిలాబాద్ బ్రహ్మానందరెడ్డిలు నియమితులు అయ్యారు.

# బిసి కులగణనపై కాకి లెక్కలు



**కరీంనగర్, ఫిబ్రవరి 3 :** బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి 15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# పెద్దగట్టులో జాతర సందడి





**సూర్యాపేట, ఫిబ్రవరి 3 :** రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతులస్వామి (గొల్లగట్టు) దేవరపెట్టెను కేసారం నుండి ఆదివారం రాత్రి దురాజ్‌పల్లి ఆలయానికి తరలించారు. ఆదివారం సాయంత్రం కేసారం గ్రామంలో మెంతబోయిన, మున్న వంశస్థులు, బైకానులు దేవరదేవెరపెట్టెలోని దేవతామూర్తులైన లింగమంతుల స్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, చౌడమ్మల బొమ్మలను గుడ్డలతో తుడిచి పలుసు, కుంకుమతో బొట్టు పెట్టి బంతి పూలదండలతో అలంకరించారు. కుల పెద్దలు దూప, దీపారాధన చేసి కొబ్బరికాయలు కొట్టి పరమాన్నం నైవేద్యంగా పెట్టి, మొక్కి దేవెరపెట్టెను ఓ లింగా.. ఓ లింగా.. అంటూ కదిలించారు. ఆదివారం రాత్రి కేసారం గ్రామం నుండి ప్రారంభమైన దేవెరపెట్టె తరలింపు అర్ధరాత్రి వరకు దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి ఆలయానికి చేరుకుంది. దేవెరపెట్టెను శనివారం మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, చీకటాయపాలెం గ్రామం నుండి ఊరేగింపుగా కేసారానికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, డైరెక్టర్లు మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన మల్లయ్య, కుల పెద్దలు మెంతబోయిన పెద్ద నాగయ్య, మెంతబోయిన వెంకన్న, మెంతబోయిన బుచ్చయ్య, మెంతబోయిన సందయ్య, మెంతబోయిన గంగయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**దురాజ్‌పల్లి ఆలయానికి దేవెరపెట్టె రాక**






## యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి!

ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించు కోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ది పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్‌ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్‌ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్‌ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజ్రీవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్‌బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్‌కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను కేజ్రీవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజ్రీవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్యకాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ధి చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.

# కుంభమేళాలలో జనజాతర





**ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 3:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తులు జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. జనవరి 29న మౌనీ అమావాస్యను పురస్కరించుకుని కుంభమేళాకు భక్తులు పోటెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.

# కుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చించాలి

### పార్లమెంటులో విపక్షాల ఆందోళన

### తిరస్కరించిన స్పీకర్, డిప్యూటి ఛైర్మన్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** కుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను పార్లమెంట్ చర్చించాలంటూ లో విపక్షాలు లేవనెత్తాయి. సోమవారం ఉభయ సభలు ప్రారంభం అయిన వెంటనే పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను లోక్‌సభ స్పీకర్ తీవ్రంగా ఖండించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ.. నినాదాలు ఆగలేదు. ఈ పరిస్థితుల మధ్యే లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమాధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడించేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ అజెండాపై బిజెనెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నిబంధనలు 267 కింద ఇచ్చిన మొత్తం 9 నోటీసులను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. 2022 డిసెంబర్ 8, డిసెంబర్ 19న రూల్ నెంబర్ 267 కింద ఇచ్చిన వివరణను సభ్యులు గుర్తు చేసుకోవాలని రాజ్యసభ ఛైర్మన్ పేర్కొంటూ .. ఈనోటీసులు ఆ ఆదేశాలకు అనుగుణంగా లేనందున తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కుంభమేళా నిర్వహణలో లోపాలు, రాజ్యాంగాన్ని అగౌరవపరచడంపై నోటీసులు వచ్చాయని అన్నారు. కుంభమేళా ఘటనపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

# రాజస్థాన్‌లో మతమార్పిడి నిరోధక చట్టం

### నేడు అసెంబ్లీ ముందుకు రానున్న బిల్లు

### కఠిన చర్యలకు ఉపక్రమించిన బిజెపి ప్రభుత్వం



**జయపుర, ఫిబ్రవరి3:** బలవంతపు మత మార్పిడులను నిరోధించేందుకు రాజస్థాన్‌లోని భజన్ లాల్ శర్మ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. అందుకోసం బడ్జెట్ సమావేశాల వేదికగా రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024 (రాజస్థాన్ ప్రోహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ కన్వర్షన్ ఆఫ్ రిలిజియన్ బిల్లు 2025)ను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. ఈ బిల్లుపై అసెంబ్లీలో చర్చించి ఆమోద ముద్ర వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే గతేడాది అంటే 2024, నవంబర్‌లో ఈ బిల్లు ముసాయిదాను భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని కేబినెట్ ఆమోదించింది. మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకొన్న వారు.. దాదాపు రెండు నెలల ముందు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని తమ సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంది. ఇందులో ఎవరి బలవంతం కానీ.. ఎవరి ప్రోద్బలం కానీ లేదని తెలిపాలి. అనంతరం మత మార్పిడికి అనుమతి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులు చోటు చేసుకొంటున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వాటిని నిరోధించేందుకు రాజస్థాన్‌లోని బీజేపీ ప్రభుత్వం ఈ తరహా చర్యలకు చేపట్టనుంది. ఓ వేళ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వారితోపాటు మహిళలు, మైనర్లను బలవంతంగా మత మార్పిడులకు పాల్పడితే.. రెండు నుంచి 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ. 25 వేల వరకు జరిమానా సైతం విధించే విధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు ఆమోదం పొందితే.. బలవంతపు మతమార్పిడులకు అడ్డుపడే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చ అయితే రాష్ట్రంలో జోరందుకుంది. ఇక ఈ మత మార్పిడి నిరోధక బిల్లుపై రాజస్థాన మంత్రి కె.కె.బిష్ణోయ్ మాట్లాడుతూ.. లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా ఈ బిల్లును ప్రవేశపెడుతున్నా మన్నారు. తద్వారా అమాయక బాలికలను ప్రలోభపెట్టడాన్ని ఆపవచ్చని ఆయన పేర్కొన్నారు. గతేడాది రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ.. తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక ప్రకటన చేశారు. రాజస్థాన్ ప్రభుత్వం అక్రమ మతమార్పిడికి అడ్డుకట్ట వేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సీఎంవోలో జరిగిన కేబినెట్ భేటీలో ప్రేరేపరించండం లేదా మోసం చేసి మత మార్పిడులు జరిగే ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు అసెంబ్లీలో రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024ను ప్రవేశ పెట్టాలని నిర్ణయించామన్నారు. ఒక వ్యక్తి చట్టవిరుద్ధ మత మార్పిడి కోసం వివాహం చేసుకోంటే.. అది చెల్లదని ప్రకటించే హక్కు కుటుంబ కోర్టుకు ఉంటుందని సీఎం వివరించారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ రూరల్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించి ,విద్యార్థులకు మధ్యాహ్న అందించే వంటలను , స్టోర్ రూమ్ లోని సరుకులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలతో కర్రీలు చేయాలన్నారు. కాలం చెల్లిన సరుకులను ఉపయోగించకూడదని సూచించారు. తొమ్మిదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంపై పలు ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా పాఠాలు పూర్తిచేసి తిరిగి సిలబస్ మరోసారి రివిజన్ పై దృష్టి సారించాలన్నారు. పది ఫలితాల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థినిలను సన్నద్ధం చేయాలని సూచించారు. గురుకుల పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రత్నా బాయి, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ సవరించాలి

**ఉద్యమ కెరటం, నేరడిగొండ :** కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వదిలి, కేంద్ర బడ్జెట్ సవరించి, తెలంగాణకు ముఖ్యంగా వెనకబడ్డ జిల్లా అదిలాబాద్ కు నిధులు కేటాయించాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంపై బిజెపి కేంద్ర ప్రభుత్వ పక్షపాతాన్ని నిరసిస్తూ సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్ అటు తెలంగాణ రాష్ట్రానికి, ఇటు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి తీవ్ర అన్యాయాన్ని మిగిల్చిందని ఆయన మండిపడ్డారు. మోడీ, బీజేపి పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కక్ష్యపూరిత వైఖరిని ఎండగట్టారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బీజేపీకి 4 గురు ఎమ్మెల్యే లు ఒక ఎంపీ ని ఇచ్చినా కూడా ఇక్కడి ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఆదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదని విమర్శలు చేశారు., సీసీఐ ఫ్యాక్టరీ తెరిపించటం కానీ, విమానాశ్రయం ఏర్పాటు చేయటం కానీ ,రైల్వే అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# కేంద్రం మొండి వైఖరిని విడాలి

## తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** కేంద్ర బడ్జెట్ అటు తెలంగాణ రాష్ట్రానికి, ఇటు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి తీవ్ర అన్యాయాన్ని మిగిల్చిందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంపై బిజెపి కేంద్ర ప్రభుత్వ పక్షపాతాన్ని నిరసిస్తూ సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు, జెండాలతో నిరసన ర్యాలీగా బయలుదేరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. మోడీ, బిజెపి లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కక్ష్యపూరిత వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బీజేపీకి 4 గురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీని ఇచ్చినా కూడా ఇక్కడి ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఆదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదని అన్నారు. సీసీఐ ఫ్యాక్టరీ తెరిపించటం కానీ, విమానాశ్రయం ఏర్పాటు చేయటం కానీ ,రైల్వే అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,నవీన్ రెడ్డి, నరసింహ చారి, అనుముల ఉషన్న ,జుబేదా, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి , అబిబ్ , వసీం, అలీం, ప్రవీణ్, ఖమర్ బేగం, ప్రభాకర్, సురేష్, గౌతమ్, సుభాష్, రాజేందర్ ,ఫేరోజ్, కిరణ్, శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాలి మహ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఈ నెల 9న నిర్వహించనున్న అఖిల భారతీయ మాలి మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ , పూలే గెస్ట్ హౌస్ ఆదిలాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అఖిల భారతీయ మాలీ మహా సంఘం జాతీయ అధ్యక్షులు విలాస్ రావు పాటిల్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర, జిల్లా, యువజన, మహిళా విభాగం ఎన్నికల నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి మాలి కులస్తులైన క్రియాశీల యువకులు, మహిళలు పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాలి మహా సంఘం రాష్ట్ర కోశాధికారి సతీష్ గుర్నులే, జిల్లా అధ్యక్షులు విజయ్ వాడగురే, పట్టణ అధ్యక్షులు శీను ఆచారి, కార్యవర్గ సభ్యులు చౌదరి తులసిరామ్, మోహూర్లే శ్రీను, షేన్డే గురుదేవ్, ఆత్మరామ్ బెండరే, దీపక్ షేన్డే తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల సదస్సును జయప్రదం చేయాలి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ :** ఎస్సీ వర్గీకరణ కోసం ఈ నెల 7న నిర్వహించే 'హలో మాదిగ.. చలో హైదరాబాద్' సదస్సును లక్ష డప్పులతో జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గజ్జల అశోక్ మాదిగ కోరారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో వర్గీకరణ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జరిగితేనే 59 ఉపకు లాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించే సభకు చీమల దండులా మాదిగలందరూ ఆట పాటలు, డప్పుల దరువులతో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు గొనె ఆడేళ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిశుమందిర్‌లో అక్షరాభ్యాసాలు




**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్:** వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతి శిశు మందిర్ లో చిన్నారులకు అక్షరబ్యాసాలు నిర్వహించారు. సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక సరస్వతి విద్యాపీఠం ఆవరణలో నిర్వాహకులు అర్చకుల సమక్షంలో చదువుల తల్లి సరస్వతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. అక్షరా భ్యాసాలతో పాఠశాల ఆవరణ కిటి కీటలాడింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పాత శ్రీనివాస్, సభ్యులు గంధం శ్రీనివాస్, చిలివేరి వెంకటేశ్వర్, కిశోర్, వేణు గోపాల్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.



### హనుమాన్ ఆలయంలో...

వసంత పంచమిని పురస్కరించుకొని పట్టణంలోని కేస్లపూర్ హనుమాన్ ఆలయంలో పూజారి శిరీష్ శర్మ చిన్నారులకు అక్షరబ్యాసాలు నిర్వహించారు.

# సాయిబాబా జాతరకు ఎమ్మెల్యే హాజరు




**ఉద్యమ కెరటం, ఇచ్చోడ :** ఇచ్చోడ మండల కేంద్రం లోని సాయిబాబా గుడి జాతరకు స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఆలయం జెండా ఆవిష్కరణ అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేను కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్ బీఆర్ఎస్ నాయకులు ఏనుగు క్రిష్ణరెడ్డి, గాడ్గే సుభాష్, సురేందర్ యాదవ్, ప్రితం రెడ్డి, ఏడ్మల రాజేశ్వర్ రెడ్డి, పాండ్ రంగ్, రాథోడ్ సజన్, శిరీష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి ఉన్నారు.

# శివాలయం తృతీయ వార్షికోత్సవం



**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ గ్రామంలోని భక్త మార్కండేయ శివాలయం తృతీయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు, ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల వేద చరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. హొమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎలుక రామన్న-విజయలక్ష్మి, పురం శెట్టి రాజు - తిరుమల దంపతులు పాల్గొన్నారు. శ్రీ భక్త మార్కండేయ దేవాలయం తృతీయ వార్షికోత్సవం పూజలు తిలకించడానికి తాండూర్ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సురభి ఆగమరావు, ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపాల్, పేరక రాజన్న, వనమాల కైలాసం, పురం శెట్టి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీలో ఘనంగా వసంత పంచమి



**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** మంచిర్యాల పట్టణంలోని ట్రినిటీ పాఠశాలలో వసంత పంచమి ఉత్సవాన్ని సోమవారం పాఠశాల కరస్పాండెంట్ సుమనా థామస్ చదువుల తల్లి సరస్వతిదేవి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు చక్కటి ప్రతిభవంతులవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణ తోపాటు దేశ అభివృద్ధికి తోడ్పడి ఆదర్శవంతులుగా కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిన్నింగ్‌లలో పత్తి కొనుగోళ్ల నిలిపివేత

**ఉద్యమ కెరటం, తాండూర్:** వ్యవసాయ మార్కెట్ కమిటీ, బెల్లంపల్లి పరిధిలోని రేపల్లెవాడ గ్రామ సమీపమున గల మహేశ్వరి జిన్నింగ్ మిల్లు, శ్రీరామా జిన్నింగ్ మిల్లు లలో ఈనెల 5వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లు నిలిపివేయడం జరుగుతుందని బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సిద్ధం భాస్కర్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో పత్తి మరియు పత్తి గింజలు అధికంగా నిలువలు ఉండడంచే తాత్కాలికంగా పత్తి కొనుగోలు బంద్ ఉంటుందని, తిరిగి ఈ నెల 6వ తేదీ గురువారము నుండి యధావిధిగా పత్తి కొనుగోళ్లు జరుగుతాయన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వసంత పంచమి

**ఉద్యమ కెరటం, తాండూర్:** వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో సోమవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ పూజోత్సవం, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు చేపట్టి అనంతరం పలకలు, పండ్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్, కార్యదర్శి కాసనగొట్టు మని కృష్ణ, కోశాధికారి రాచకొండ మహేష్, సభ్యులు నరేష్,వెంకటరమణ, రమేష్,భాస్కర్ పాఠశాల సిబ్బంది కవిత, రజిత తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# నేడు అఖిలపక్షం సమావేశం



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు అఖిలపక్షం సమావేశం నిర్వహించనున్నట్లుగా ఎంపీడీవో గౌరీ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదేశానుసారం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఓటర్ లిస్ట్ పై అభిప్రాయం కుల గణన తదితర అంశాలపై రాజకీయ ప్రజా ప్రతినిధులు సలహాలు సూచనలు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పోక్సో కేసు నమోదు చేయాలి



**ఉద్యమ కెరటం, నిర్మల్ టౌన్ :** విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారనే దానిపై ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేసి సస్పెండ్ చేసిన కలెక్టర్.. సమగ్ర విచారణ జరిపించాలని సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం డిమాండ్ చేశారు. ఘటనకు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. విద్యార్థినులకు భరోసాగా ప్రతి ప్రభుత్వ బడులతో పాటు ప్రైవేటు బడులలో కూడా కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బెజ్జూర్‌లో ఘనంగా వసంత పంచమి





**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు సరస్వతి మాత పూజ అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సత్యసాయి అనాథ వృద్ధాశ్రమానికి విద్యార్థుల ద్వారా సేకరించిన రూ. 8వేలను ట్రస్ట్ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కావిడే వసంత్, కరస్పాండెంట్ ఓం ప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని పెద్ద సిద్దాపూర్ గ్రామపంచాయతీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్ రాచకొండ స్వప్న నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వసంత పంచమి సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. వసంత పంచమి రోజున చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహిస్తే మేధోశక్తి పెంపొందడంతో పాటు చదువుపై మక్కువ పెరుగుతుందని అనాదిగా వస్తున్న ఆచారంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయురాలు మహేశ్వరి, గ్రామస్తులు, తల్లిదండ్రులు ఉన్నారు.

# జయప్రదం చేయండి

**ఉద్యమ కెరటం, ఇచ్చోడ:** ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిట్టి రవి మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కూడాల స్వామి మాదిగతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నారన్నారు. 30 ఏళ్ల వర్గీకరణ పోరాటానికి మద్దతు తెలిపిన ప్రజాస్వామ్యవాదులు వర్గీకరణ వాదులు మానవతావాదులు సబ్బండ వర్గాలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్ మాదిగ, బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లూరి శేఖర్ మాదిగ, రేణిగుంట సురేష్ మాదిగ, మచ్చ గంగన్న, సుంకె అనిల్ మాదిగ , ఆరెపల్లి రవి మాదిగ, గంగన్న, ముదిగంపల్లి వెంకటేష్, దుబ్బాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** మహిళలు స్వయం సహాయక ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని రాజర్షి షా అన్నారు. ఇందిరా మహిళా శక్తి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సంచార చేపల విక్రయ వాహనాన్ని సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సంచార చేపల అమ్మకం వాహనం సరస్వతీ మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తాప్రె సునీత కు మంజూరు చేశారన్నారు. ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేశారని, జైనథ్ లో చేపల అమ్మకాలు చాలా జరుగుతాయని అక్కడ దొరికే చేపలతో మంచి ప్రోడక్ట్ తయారు చేసి మొబైల్ వ్యాన్ ద్వారా అన్ని రకాల వంటలు తయారు చేసి లాభాలు పొందాలని అన్నారు. ప్రజలకు మంచి నాణ్యత తో కూడిన వంటలను అందజేసి లాభాలు పొందాలని అన్నారు.సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం 5 రోజుల పాటు సభ్యురాలికి శిక్షణ ఇచ్చారన్నారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. డీఆర్డీవో శాఖాధికారులు సహకారం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో రవీందర్, జిల్లా మత్స్య శాఖాధికారి, మండల సమైఖ్య సభ్యులు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. తెలంగాణ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలపై సోమవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు, నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల అధికారి గా కలెక్టర్, సహాయ రిటర్నింగ్ అధికారులుగా ఆర్డీఓ ఆదిలాబాద్, ఉట్నూర్‌గా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవులు కారణంగా నామినేషన్లు స్వీకరిస్తారని చెప్పారు. 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్‌ల ఉపసంహరణ ఉంటుందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని, మార్చ్ 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

# బుడుందేవ్ ఆలయ అభివృద్ధికి కృషి

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :



**ఉద్యమ కెరటం,ఉట్నూర్ :** ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు ఇతరుల కంటే భిన్నంగా ఉంటాయని ప్రకృతినే దైవంగా భావించి పూజలు చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామంలో కొలువు తీరిన బుడుందేవ్ జాతర ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెస్రం వంశీయులు,కాంగ్రెస్ నాయకులతో కలసి పూజలు నిర్వహించారు. అనంతరం మెస్రం వంశీయులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పుష్యమాసాన్ని పురస్కరించుకొని అత్యంత పవిత్ర హృదయంతో నియమనిష్టలతో దేవతలను ఆరాధించే సంస్కృతి ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని,వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆదివాసి పెద్దలపై ఉందని తెలిపారు.నేటి యువత సంస్కృతి సంప్రదాయాలను మర్చి కొత్త సంస్కృతిని అవలంబించడం సరైనది కాదని అన్నారు. ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. బుడుందేవ్ ఆలయంలో గత ఏడాది బోర్ వెల్ వేశామని తెలిపారు.త్వరలో సీసీ రోడ్డుతో పాటు ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చూడతామన్నారు.తదనంతరం మెస్రం వంశీయులతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌నిరసన

**ఉద్యమ కెరటం,ఇంద్రవెల్లి:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని పీసీసీ అధ్యక్షులు ఆదేశాలు మేరకు సోమవారం ఇంద్రవెల్లిలో కాంగ్రెస్‌నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముకాడే ఉత్తం, పట్టణ అధ్యక్షులు ఎండి జహీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడప శ్రీకాంత్, సోషల్ మీడియా ఖానాపూర్ నియోజకవర్గం కన్వీనర్ అత్రం కళ్యాణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, సుమోరి నాగోరావ్, సుర కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ పడవల గోపాల్ సింగ్, మాజీ ఎంపీటీసీ సత్యానంద్ బావాలే, విశాల్ పరత్వాగ్, వరుణ్ ఫడ్, హుషార్ సింగ్, పవర్ ధూద్రం, గేడం సుమన్ భాయ్, తుమ్రాను దాను, తుమ్రామ్ ప్రభాత్రావు, ఎండి జునేద్, గెలిచే నారాయణ, ఎద్దుల వారి ప్రకాష్, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# బీజేపీ ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలి

**ఉద్యమ కెరటం, ఉట్నూర్ :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయింపులో గాడిద గుడ్డు ఇచ్చిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ చీఫ్ పిలుపుమేరకు నిరసన చేపట్టి, దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు, ఆదిలాబాద్ జిల్లా ఎంపీ బడ్జెట్ నిధుల కేటాయింపులో నోరు మెదపకపోవడం దేనికి సంకేతమని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఈ బడ్జెట్ బాధలను మిగిలించిందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు బీజేపీ ఎంపీలు,ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మొండి చేయి చూపడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యుఐ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించకపోతే 11 నుంచి ఆందోళన

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** ఆసిఫాబాద్ డిపోలో టీం డ్రైవర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఈనెల 11 నుంచి టీమ్ సర్వీస్ విధులను బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే , ఆర్టీసీ డిఎం విశ్వనాథ్ కి డ్రైవర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డిపో మేనేజర్ వేధింపులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని,కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు,గత కొన్ని సంవత్సరాలుగా టిమ్ డ్రైవర్స్ గా పనిచేయుచున్నారని కానీ ఈ మధ్య పని భారం పెరిగి మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని,టికెట్లు ఇవ్వడం కార్గో చూసుకోవడం దీంతో మానసికంగా కుంగిపోతున్నారని అన్నారు. హైదరాబాద్ టీం సర్వీస్కు మూడు మాస్టర్లు ఇస్తున్నారని కానీ ప్రస్తుతం ఉన్న డిఎం విశ్వనాథ్ రెండు రోజులకు పరిమితం చేయాలని ఒత్తిడి చూస్తున్నారని అన్నారు. ఆర్డినరీ సర్వీసులను కూడా రెండు రోజులు డ్యూటీలను ఒక్కరోజుగా మార్చి పని భారం పెంచుతు, ప్రతి రోజు కార్మికులను వేధింపులకు గురిచేస్తున్న ఆర్టీసీ డీఎం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను వేటాడే ముఠా పట్టివేత



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ :** వన్యప్రాణులను వేటాడే ముఠాను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ లో జైపూర్ నుంచి చెన్నై వెళ్తున్న రైలు నుంచి మధ్యప్రదేశ్‌కు చెందిన కొందరు అనుమానితులను ఆర్పీఎఫ్ పోలీసులు, టౌన్ పోలీస్, అటవీశాఖ అధికారులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఫూట్ ట్రాప్స్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని అటవీశాఖ కార్యాలయానికి తరలించి, విచారిస్తున్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY





# నాణ్యతేదీ?

- ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్..!
- కొరవడిన పర్యవేక్షణ!
- కనిపించని క్వాలిటీ కంట్రోల్ శాఖ తనిఖీలు
- నత్తనడకన రోడ్డు పనులు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో రోడ్ల భవనాల శాఖ ఒక బ్రహ్మ పదార్థం, ఎవరికి అర్థం కాదు, సరైన సమాచారం ఇవ్వరు. సమాచారం అడిగితే ఏదో విధంగా తప్పించుకొని తిరుగుతారు. జవాబుదారితనం అనేది ఉండదు. అసలు ప్రజలకు, పత్రికలకు సమాచారం ఇవ్వడానికి సుముఖత చూపించరు. శాఖలో క్రింది నుండి పై వరకు అంతా అవినీతిమయమే. అవినీతి అక్రమాలలో అందరి చేతివాటం ఉంటుంది.**

**- ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి/జైనూర్**

జిల్లాలో రోడ్ల -భవనాల శాఖ పరిధిలో జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు,భవనాలు -రహదారుల నిర్మాణం జరుగుతున్నాయి. ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు పాటించరు. నాసిరకం పనులు చేసిన ఎవరు ప్రశ్నించరు. ప్రస్తుతం ఆసిఫాబాద్ ఎక్స్ రోడ్ నుండి ఊట్నూర్ వరకు మొత్తం 67 కిలోమీటర్ ల 2022 లో పనికి మంజూరు లభించింది. అందులో ఎనిమిది కిలోమీటర్ అదిలాబాద్ జిల్లా పరిధిలోకి వస్తుంది. కాగా ఉట్నూరు ఎక్స్ రోడ్డు నుండి ఆసిఫాబాద్ వైపు లాల్ టెకిడికి సమీపం వరకు 4 కిలోమీటర్ వరకు పనులు పూర్తయినట్లు రోడ్ల భవనాల శాఖ అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం 59 కిలోమీటర్ల వరకు పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. లాల్ టేకిడి సమీపంలోని దేవాలయం నుండి టీంకపల్లి వరకు గుంతలను పూడ్చి వేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. టింకపల్లి నుండి బూసిమెట్ట వరకు 19 కిలోమీటర్లు మేరకు పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. బూసిమెట్ట నుండి జైనూర్ వరకు రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో 6 కిలోమీటర్ ల రోడ్డు పూర్తిగా తొలగించి తిరిగి వేయాల్సి ఉంటుంది. ధనోరా గ్రామం నుండి కెరమేరి మధ్యన అంబరావుగూడ వరకు వెట్ మిక్స్ తో రోడ్డు మరమ్మత్తులు చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా బూసిమెట్ట నుండి కెరమెరి వరకు 23 కిలోమీటర్ల రోడ్డు నిర్మించాలి. ఇందులో 7 కిలోమీటర్ మేరకు రిజర్వ్ ఫారెస్ట్,వన్యప్రాణుల సంరక్షణ కొరకు అనుమతులు లేకపోవడంతో, అక్కడ రోడ్డు నిర్మాణం జరగడం లేదు. ఇందులో 16 కిలోమీటర్ మేర డబుల్ రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉంటుంది. ఈ డబుల్ రోడ్డులో గుంతలు ఉంటే పూడ్చివేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అంబరావు గూడ నుండి ఆసిఫాబాద్ ఎక్స్ రోడ్ 13 కిలోమీటర్ల లో జెండాగూడ నుండి ఆసిఫాబాద్ ఎక్స్ రోడ్డు 1.3 కిలోమీటర్ల లో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కాగా ప్రస్తుతం తాత్కాలికంగా పనులు నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగినట్లు సమాచారం. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. అయితే ఆసిఫాబాద్ ఎక్స్ రోడ్డు నుండి ఉట్నూర్ ఎక్స్ రోడ్డు వరకు 67 కిలోమీటర్ వరకు రోడ్డు నిర్మాణం చేయాలి. ఈ రోడ్డు నిర్మాణం కోసం 31 కోట్ల రూపాయలతో కాంట్రాక్టర్ టెండర్ పొందారు. దీనిని పర్యవేక్షించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై



నాసిరకం పనులకు వత్తాసు పలుకుతున్నట్లు సమాచారం. నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించాల్సిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు సైతం కాంట్రాక్టర్ కనుసన్నుల్లోనే నడుస్తున్నారు. దీనితో నాణ్యత లోపించి కొద్ది రోజులలోనే తిరిగి యధాస్థితికి చేరుకుంటున్నాయి. రోడ్డు విస్తరణ, మరమ్మత్తుల పనులు 2022 సంవత్సరంలో పనులు మంజూరు కాగా 2025, మే నాటికి కాంట్రాక్ట్ నిబంధనల మేరకు పూర్తి అవ్వాల్సి ఉంటుంది. కాగా నిధుల లేమితో అధికారుల , కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. 2025 మే నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉండగా పనులు మాత్రం పూర్తి అయ్యేటట్టు కనిపించడం లేదు.



## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగ కాంగ్రెస్ ధర్నా



**ఉద్యమ కెరటం, నిర్మల్ టౌన్ :** బడ్జెట్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన కేంద్ర పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలీ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అడ్డంకిగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాది, పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ మతిన్, నాయకులు సాద సుదర్శన్, కొట్టే శేఖర్, సజ్జాద్, జునేద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



**ఉద్యమ కెరటం, ఇచ్చోడ:** మండల కేంద్రంలో రాథోడ్ రమేష్ నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ప్రారంభించారు. పేదలకు ఉచితంగా సేవలు అందిస్తున్న రాథోడ్ రమేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాధిగ్రస్తులకు పరీక్షలు



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని ఎలకపల్లి(బీ) గ్రామంలో సోమవారం కుష్ఠు వ్యాధిపై అధికారులు పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో పదిమందికి పరీక్షలు నిర్వహించగా, ఒకరికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించినట్టు పీహెచ్‌ఎన్ కమల తెలిపారు. అనంతరం రోగికి కుష్ఠు వ్యాధి నివారణ మందులను ఉచితంగా అందించి వినియోగించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో లెప్రాసి ప్రత్యేక అధికారి రాజు, ఏఎన్ఎం మేఘన, ఆశ కార్యకర్త పార్వతి, అంగన్వాడి ఉపాధ్యాయులు తిరుపతమ్మ, గ్రామస్తులు ఉన్నారు.

## బెల్లంపల్లి కి చేరుకున్న చలో కొత్తగూడెం యాత్ర




**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి :** సింగరేణి మారు పేర్ల కార్మికులు చేపట్టిన 'చలో కొత్తగూడెం'యాత్రం సోమవారం బెల్లంపల్లికి చేరుకోగా, మారుపేర్ల నాయకులకు పూలమాలలతో స్వాగతం పలికారు. వారికి మద్దతుగా బెల్లంపల్లి తిలక్ స్టేడియం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమలవేసి మారుపేర్ల సమస్యపైన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం ఎస్ఓకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బెడ్డల విజయ్ కుమార్, మారుపేర్ల నాయకులు, ఎస్ఓకెఎస్ నాయకులు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రవణ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పలు ప్రైవేటు షాపుల ప్రారంభం

ఉద్యమ కెరటం, ఇచ్చోడ : మండల కేంద్రంలో మెడిపట్ల మహేష్ నూతనంగా నిర్మించిన ఎంఆర్ ఫ్యాషన్స్ బట్టల షాపు, అఫ్రోజ్, మరూఫ్ నూతనంగా ఏర్పాటు చేసిన కరీంనగర్ డెయిరీ పాల షాపును సోమవారం ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ప్రారంభించారు. ఎమ్మెల్యేను షాపు యజమానులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com











# అక్రమార్కులకు అంకుశం

## నిస్సహాయకులకు ఆపన్నహస్తం

### ఈ యువ ఐపీఎస్ సేవలు అత్యద్భుతం

### ఆయనే ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని అక్రమ వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఆ అధికారి విధుల్లో చేరిన నాటి నుండే తనదైన ముద్ర వేశారు. గిరిజన ప్రాంతం లోని మారుమూల గుడేలను సందర్శించి గిరిజనులకు చలికాలం దుప్పట్లు పంచారు. ఆయా గూడాల్లో పోలీసులు మీకోసం లో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, చికిత్సలు అందించారు. పోలీసులు ప్రజల మధ్యన సత్సంబంధాలు నెలకొల్పారు. అంతేకాకుండా యువతను సరైన మార్గంలో వెళ్లే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు సబ్ డివిజనల్ అధికారిగా చిత్తరంజన్ ఐపీఎస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సబ్ డివిజన్ పరిధిలో అక్రమ వ్యాపారులు నిర్వహిస్తున్న అక్రమార్కులు తమ వ్యాపారులను తాత్కాలికంగా మూసుకున్నారు. ఇతర పనుల్లో బిజీ ఉండడంతో అక్రమార్కులు తిరిగి తమ అక్రమ వ్యాపారులు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ దందాలపై ఫిర్యాదులు రావడంతో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి చిత్తరంజన్ సోమవారం అక్రమ పశువులకు రవాణాకు కేంద్రమైన వాంకిడి మండలం గోయగాం, చిచ్ పల్లి గ్రామాలలో తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఎస్పి నిర్వహిస్తున్నట్లు సమాచారం లీక్ కావడంతో అక్రమ రవాణా దారులు పశువులను అక్కడి నుండి తరలించడానికి ప్రయత్నించారు. సాధ్యం కాకపోవడంతో పంట పొలాలలో వదిలివేశారు. దాచి ఉంచిన 100 పశువులను పంట పొలాల్లో వదిలివేసిన తన సిబ్బందితో కలిసి స్వాధీన పరుచుకొని గాయపడిన వాటిని పశు వైద్యులచే చికిత్స అందించారు. నిబంధనలకు విరుద్ధంగా మూగ జీవాలను వాహనాలలో తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇక మిగిలింది జిల్లాలో పిడిఎఫ్ బియ్యం, ఇసుక నిత్యం సరిహద్దులు దాటి మహారాష్ట్రకు , ఆదిలాబాద్ , హైదరాబాద్ తరలిస్తున్న విషయంపై దృష్టి సారించాల్సి ఉన్నది. ఎస్పీ అక్రమ వ్యాపారులను నిరోధించడానికి చేపడుతున్న చర్యల పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.





## ఉట్నూర్‌లో నకిలీ సర్టిఫికెట్ల దందా...!?

- పాఠశాల గుర్తింపు రద్దు చేయండి
- యజమాన్యం పై చీటింగ్ కేసు పెట్టాలి



**ఉద్యమ కెరటం, ఉట్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని ఓ పాఠశాల నకిలీ బోనోఫైడ్ సర్టిఫికెట్లు ఇచ్చారని వెంటనే వారి పై చీటింగ్ కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్ , టి ఎస్ ఎస్ ఓ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత డిమాండ్ చేశారు. సోవ-ంవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల నియామకాల్లో కొంతమంది నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు దక్కించుకున్నారని ఆరోపించారు. ఉట్నూర్ లోని ఓ పాఠశాల యజమాన్యం నకిలీ సర్టిఫికెట్ల దందా కొనసాగిస్తున్నారని ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ సర్టిఫికెట్లు , అక్రమంగా ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా సాధించిన ఉద్యోగస్తులకు రిమూవ్ ఫర్ సర్వీస్ చేసి అర్హులైన వారికి ఉద్యోగాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామన్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# వరుణ్‌కు బంతిస్తే చాలు..

# ఎప్పుడైనా వికెట్ తీస్తాడు



**జహీర్ ఖాన్**

ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ వరుణ్ చక్రవర్తి. అతడికే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు వరించింది. మొత్తం 14 వికెట్లు పడగొట్టాడు. ఐదో టీ20లోనూ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ క్రమంలో వరుణ్‌పై భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ ప్రశంసల వర్షం కురిపించాడు. 2021 టీ20 ప్రపంచ కప్ తర్వాత జట్టులో స్థానం కోల్పోయిన అతడు మళ్లీ రావడం అద్భుతమని.. ఆ తర్వాత పుంజుకొని వికెట్లు తీయడం అభినందనీయమని తెలిపాడు. మ్యాచ్‌లో ఏ సమయం లో బంతి ఇచ్చినా వికెట్ తీయగల సమర్థుడని కొనియా డాడు. "వరుణ్ అన్ని ఫేజుల్లో బౌలింగ్ చేయగలడు. అతడికి పవర్‌ప్లేలో బంతిస్తే వికెట్ తీస్తాడు. ఈ సిరీస్ ఆసాంతం అతడి బౌలింగ్‌ను చూస్తే అర్థమైపోతుంది. మధ్య ఓవర్లలో ఇచ్చినా.. ఆఖర్లో బౌలింగ్‌కు దింపినా ప్రత్యర్థిని హడలెత్తించాడు. భారత బౌలింగ్ కోణంలో అతడిని ఏ ప్లేస్‌లోనైనా వినియోగించుకోవచ్చు. అసలు వరుణ్ చక్రవర్తి పునరాగమనం స్టోరీ ప్రతి ఒక్కరికీ ఆదర్శం. రోజు రోజుకూ మెరుగవుతున్నాడు. స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకొని బౌలింగ్ వేస్తాడు. అదేవిధంగా వేరియేషన్లతో కూడిన బౌలింగ్ అతడి ప్రత్యేకత. కుడిచేతివాటం బ్యాటర్లు అతడిని ఎదుర్కోవడం చాలా కష్టపడాల్సి ఉంటుంది. దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ సగటున మూడేసి వికెట్లు తీయడం అభినందనీయం. నిలకడైన బౌలింగ్‌తోనే ఇది సాధ్యం" అని జహీర్ అన్నాడు.

# ఇంగ్లండ్ సిరీస్ ఓటమి..



భారత్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌ను ఇంగ్లండ్ కోల్పోయింది. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే గెలిచింది. అయితే, ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఓటమి అనంతరం ఇంగ్లండ్ వైస్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ స్పందించిన తీరు అభిమానులను, మాజీ క్రికెటర్లను ఆశ్చర్యపరిచింది. పొగమంచు ఎక్కువగా ఉండటంతో తమకు కష్టంగా మారిందని తెలిపాడు. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌ను ఎదుర్కోలేకపోయినట్లు వ్యాఖ్యానించాడు. తాజాగా పొట్టి సిరీస్‌ను నెగ్గిన భారత్‌ను అభినందించే క్రమంలో మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఆ అంశాన్ని గుర్తుచేస్తూ పోస్టు పెట్టాడు. "కుర్రాళ్లు అద్భుతం చేశారు. ఐదు టీ20ల సిరీస్‌లో భారత్‌కు ఇబ్బందులేమీ లేవు. పాపం ఇంగ్లండ్‌కే పొగమంచు సమస్య' అనే అర్థంలో ఇర్ఫాన్ స్పందించాడు.

### హ్యారీ బ్రూక్ ఏమన్నాడంటే?

"వరుణ్ చక్రవర్తి అద్భుతమైన బౌలర్. అతడిని ఎదుర్కోవడం చాలా కష్టం. పొగమంచు కారణంగా వరుణ్ బౌలింగ్ మరింత ప్రమాదకరంగా మారింది. మున్ముందు బంతి స్పష్టంగా కనిపిస్తుందని భావిస్తున్నా" అని హ్యారీ బ్రూక్ వ్యాఖ్యానించాడు. అయితే, ఆ తర్వాత చెన్నై మ్యాచ్‌లోనూ వరుణ్‌కే బ్రూక్ తన వికెట్ ఇచ్చేశాడు. అక్కడ రెండు వికెట్లు తీశాడు. దీంతో అశ్విన్ స్పందిస్తూ.. 'చెన్నైలో ఏమీ పొగమంచు లేదు. అయినా వరుణ్ అదరగొట్టాడు. ఫస్ట్ అతడు కేవలం లెగ్‌స్పిన్ మాత్రమే వేస్తాడని అనుకోవద్దు. గూగ్లీలు సంధిస్తాడు' అని పేర్కొన్నాడు. అనూహ్యంగా రాజ్‌కోట్‌లో జరిగిన మ్యాచ్‌లో వరుణ్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. కానీ, భారత్ బ్యాటింగ్‌లో విఫలం కావడంతో ఓడిపోయింది.




# నాగ్‌పూర్‌కు చేరిన భారత స్టార్లు

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు.. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఐసీసీ టోర్నీకి సన్నాహకంగా దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఇరు జట్లూ భావిస్తున్నాయి. గురువారం నుంచి సిరీస్ ప్రారంభం కానుంది. ఈక్రమంలో భారత స్టార్ క్రికెటర్లు పలువురు ఇప్పటికే తొలి వన్డేకు వేదికైన నాగ్‌పూర్‌కు చేరుకున్నారు. టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ తదితరులు ఆదివారం రాత్రే చేరుకున్నారు. మిగతా సభ్యులు ఇవాళ వచ్చే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# శివమ్ దూబె నాలుగు ఓవర్లు వేసేవాడే

## కంకషన్ వివాదంపై గంభీర్!



భారత్ – ఇంగ్లండ్ మధ్య జరిగిన టీ20 సిరీస్‌లో కంకషన్ సబ్‌స్టిట్యూట్ నిర్ణయం తీవ్ర వివాదాస్పదమైంది. నాలుగో టీ20 మ్యాచ్‌లో శివమ్ దూబె స్థానంలో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌గా వచ్చాడు. మూడు వికెట్లు తీసి భారత్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో ఈ నిర్ణయంపై ఇంగ్లండ్ మాజీలు తీవ్ర స్థాయిలో స్పందించారు. సరైన కంకషన్ రిప్లేస్‌మెంట్ కాదన్నారు. ఈ వివాదంపై భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఐదో టీ20 మ్యాచ్ అనంతరం కెవిన్ పీటర్సన్ అడిగిన కంకషన్ రిప్లేస్‌మెంట్ ప్రశ్నకు గంభీర్ సమాధానం ఇచ్చాడు. "శివమ్ దూబె ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసేవాడే. కానీ, ఆ అవకాశం రాలేదు. రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు తీశాడు" అని వ్యాఖ్యానించాడు. దీంతో మ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ చేసిన 'ఇంపాక్ట్' కామెంట్లకు కౌంటర్ ఇచ్చినట్లైందని అభిమానులు భావిస్తున్నారు. దూబె వేసిన మొదటి ఓవర్ తొలి బంతికే డేంజరస్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ వికెట్ పడగొట్టాడు. జాకబ్ బెత్‌వెల్‌ను బౌల్డ్ చేసి రెండో వికెట్ తీశాడు.

### సిరీస్‌లో భారత ప్రదర్శనపై...

"ఇంగ్లండ్ అత్యంత బలమైన జట్టు. ఏదో ఒక మ్యాచ్‌లో మేం ఓడిపోయినా భయపడలేదు. ప్రతి మ్యాచ్‌లోనూ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. ఈ మ్యాచ్‌లోనూ 250ం స్కోరు చేయాలనే ఉద్దేశంతో బరిలోకి దిగాం. కొన్నిసార్లు 120కే ఆలౌటైన సందర్భాలను చూశాం. అభిషేక్ శర్మ వంటి యువ క్రికెటర్లకు మద్దతుగా ఉండాలి. కుర్రాళ్ల పట్ల ఓర్పు ప్రదర్శించాలి. ఇప్పుడున్న యువకులు నిర్భయంగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నారు. అభిషేక్ సెంచరీ కంటే మరొక అత్యుత్తమ శతకం లేదనిపిస్తోంది. ఫలితం మనకు అనుకూలంగా వస్తున్నప్పుడు అంతా బాగుంటుంది. అయితే, భారత్‌లోని 150 కోట్ల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నామన్న సంగతి ప్రతి క్రికెటర్‌కూ తెలుసు. రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి బౌలింగ్ జట్టుకెంతో ముఖ్యం. బ్యాటింగ్‌లో టాప్ –7 బ్యాటర్లు దూకుడుగా ఆడాలని మేం కోరుకుంటాం. అదే విధంగా ఫిక్స్‌డ్ బ్యాటింగ్ ఆర్డర్‌ను పెట్టుకోలేదు. ఇదే దూకుడైన ఆటతీరును వన్డేల్లోనూ కొనసాగించాలని భావిస్తున్నాం" అని గంభీర్ స్పష్టం చేశాడు.




# బీపీఎల్.. పేమెంట్ ఇవ్వలేదని క్రికెటర్ల కిట్‌బ్యాగ్‌లకు బస్ డ్రైవర్ లాక్!

బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ మరోసారి వార్తల్లో నిలిచింది. బంగ్లా క్రికెట్ బోర్డు ఆధ్వర్యంలో జరుగుతోన్న ఈ లీగ్‌లోని ఓ ఫ్రాంచైజీకి తీవ్ర ఆర్థిక కష్టాలు ఎదురయ్యాయి. ఎంతలా అంటే ఆటగాళ్లను బస్సుల్లో తిప్పే డ్రైవర్లకు కూడా పేమెంట్ చేయలేని పరిస్థితి ఎదురైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కొందరు విదేశీ క్రికెటర్లకు ఇంకా సొమ్ము చెల్లించకపోవడంతోపాటు హోటల్స్ బిల్లును క్లియర్ చేయలేదని తెలుస్తోంది. దాంతో వారంతా స్వదేశానికి వెళ్లే అవకాశం లేకుండా ఢాకాలోనే ఉండిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. "విదేశీ క్రికెటర్లకు సంబంధించిన బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని అన్ని జట్ల ఓనర్లు హామీ ఇచ్చారు. దీంతో దర్బార్ రాజ్‌షాహి క్యాంప్‌లోని కొంతమంది స్థానిక క్రికెటర్లు హోటల్ గదులను ఖాళీ చేసేశారు. అయితే, వారికి ఇంకా బకాయిలు రావాల్సిఉంది" అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఈక్రమంలో మరో వార్త దర్బార్ రాజ్‌షాహి జట్టును సంక్లిష్టంలో పడేసింది. క్రికెటర్లకే కాకుండా టోర్నీ ఆసాంతం దేశవ్యాప్తంగా టీమ్‌ను బస్సుల్లో తిప్పిన డ్రైవర్లకు కనీసం పేమెంట్ చేయలేదట. దీంతో ప్లేయర్ల కిట్ బ్యాగ్‌లను బస్సులో పెట్టేసి తాళం వేసినట్లు సమాచారం. పేమెంట్ క్లియర్ చేసిన తర్వాతనే కిట్లను తీసుకెళ్లాలని ఇప్పటికే సదరు డ్రైవర్ చెప్పినట్లు తెలిసింది. "ఇది తీవ్ర పశ్చాత్తాపం, సిగ్గుపడాల్సిన విషయం. వారు మాకు పేమెంట్ చేస్తే కిట్‌లను ప్లేయర్లకు ఇచ్చేస్తాం. ఇప్పటివరకు నేను నా నోటిని తెరవలేదు. ఇప్పుడు మాత్రం చెల్లించాల్సిందేనని చెబుతున్నా. కిట్లలో స్వదేశీ, విదేశీ ప్లేయర్లకు చెందినవి ఉన్నాయి. నాకు రావాల్సిన పారితోషికంలో ఎక్కువ భాగం చెల్లించలేదు. కాబట్టి నేను ఇవ్వలేను" అని డ్రైవర్ మహమ్మద్ బాబుల్ వెల్లడించాడు.

# సంజూ శాంసన్ వేలికి గాయం..

## కీలక మ్యాచులకు దూరం..!



ముంబయిలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో సంజూ శాంసన్ గాయపడ్డాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి తగలడంతో టీమిండియా వికెట్ కీపర్ చూపుడువేలుకు తీవ్రంగా గాయమైంది. ఈక్రమంలో నెల రోజులకుపైగానే క్రికెట్‌కు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాంతో రం జీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌కు సైతం అం దుబాటులో ఉండకపోవచ్చని తెలుస్తున్న ది. అదే సమయంలో ఐపీఎల్ ప్రారంభం లో పలు మ్యాచులు ఆడడం కూడా సందేహాస్పదంగా మారింది. మీడియా నివేదికల ప్రకారం.. గాయం కారణంగా సంజూ స్వస్థలమైన తిరువనంతపురానికి చేరుకున్నాడు. గాయం నుంచి కోలుకున్న తర్వాత నేషనల్ క్రికెట్ అకాడమీలో శిబిరంలో పాల్గొంటాడు. ఎన్‌సీఏ ఆమోదం తెలిపితేనే మళ్లీ క్రికెట్ ఆడేందుకు అవకాశం ఉంటుంది. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో శాంసన్ కుడి చూపుడు వేలులో ఫ్రాక్చర్ ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నెట్స్‌లో ప్రాక్టీస్ ప్రారంభించేందుకు కనీసం ఐదు నుంచి ఆరువారాల సమయం పడుతుందని.. దాంతో ఫిబ్రవరి 8–12 మధ్య పుణేలో జరిగే కేరళ తరఫున రంజీ క్వార్టర్ ఫైనల్‌లో ఆడే అవకాశం లేదు. ఐపీఎల్ మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నది. ఫైనల్ మ్యాచ్ మే 2025న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగనున్నది. ప్రారంభం కానుంది, ఫైనల్ మ్యాచ్ మే 25న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగనున్నది. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో శాంసన్ భారీ ఇన్నింగ్స్ ఆడలేకపో యాడు. ఐదు మ్యాచుల్లో 10.20 సగటు, 127.58 స్ట్రయిక్ రేట్‌తో కేవలం 51 పరుగులు చేశాడు. మొదటి మూడు మ్యాచ్‌ల్లో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో అవుట్ అవగా.. నాల్గో మ్యాచ్‌లో సాకిబ్, ఐదో మ్యాచ్‌లో మార్క్‌వుడ్ అవుట్ చేశాడు.



## ఆ ఒక్క స్పెల్‌తో..

# వన్డే సిరీస్‌లో షమీని ఆపలేం

**మాజీ క్రికెటర్ పార్థివ్**

ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ రెండు మ్యాచ్‌లు ఆడాడు. ఒక మ్యాచ్‌లో వికెట్లేమీ తీయలేదు. మరో టీ20లో మాత్రం మూడు వికెట్లు పడగొట్టాడు. దాదాపు 14 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన షమీ మునుపటిలా బౌలింగ్ చేయడం అభిమానులను ఆకట్టుకుంది. మైదానంలోనూ, బ్యాటింగ్ చేసేటప్పుడు రన్నింగ్‌లోనూ ఉత్సాహంగా ఉన్నాడు. ఆఖరి మ్యాచ్‌లో వేసిన స్పెల్‌తో షమీ వన్డే సిరీస్‌లో ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతాడని మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ వ్యాఖ్యానించాడు. "దాదాపు 444 రోజుల తర్వాత షమీ అంతర్జాతీయ క్రికెట్‌లో వికెట్ తీశాడు. ఇంగ్లండ్‌తో ఐదో టీ20 మ్యాచ్‌లో అతడు వేసిన తొలి ఓవర్‌లో భారీగా పరుగులు ఇచ్చాడు. అక్కడ అతడికి అదృష్టం కలిసిరాలేదు. గాయం నుంచి కోలుకొని ఇంటర్నేషనల్ క్రికెట్ ఆడటం తేలికైన విషయం కాదు. ఫ్లాట్ వికెట్ మీద బౌలింగ్ చేయడం సవాలే. ప్రత్యర్థి కూడా 247 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించింది. అయితే, మళ్లీ తన రెండో ఓవర్‌లో అతడు చాలా క్రమశిక్షణతో బౌలింగ్ చేసి కీలకమైన వికెట్ తీశాడు. ఆ తర్వాత కూడా మరో రెండు వికెట్లు పడగొట్టాడు. తప్పకుండా ఇది అతడికి వన్డే సిరీస్‌కు ముందు ఆత్మవిశ్వాసం ఇస్తుంది" అని పార్థివ్ తెలిపాడు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com



# రూ.300 కోట్ల క్లబ్‌లో చేరిన 'సంక్రాంతికి వస్తున్నాం'





విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. 300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగు లో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్య మంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటా డు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్య రాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.




## ఎదురుచూపులకు చెక్..
### 'కన్నప్ప' నుంచి ప్రభాస్ లుక్ రివీల్

హైదరాబాద్: మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'కన్నప్ప'. భారీ తారాగణంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో ప్రభాస్ ఓ కీలక పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆయన పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం తాజాగా పోస్టర్ షేర్ చేసింది. రుద్ర పాత్రలో ప్రభాస్ కనిపించనున్నారని చెప్పింది. "ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు!! శివాజ్ఞ పరిపాలకుడు!!!" అని టీమ్ పేర్కొంది. ఏప్రిల్ 25న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా ఈ సినిమా సిద్ధమవుతోంది. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'మహాభారత' సిరీస్‌ని తెరకెక్కించిన ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తున్నారు. ఇందులో కీలకమైన పరమశివుడి పాత్రలో బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటిస్తున్నారు. భారీ బడ్జెట్, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని ప్రకటించినప్పుడు ప్రభాస్–నయనతారలు శివపార్వతులుగా కనిపించనున్నారని టాక్ వినిపించింది. అయితే కాజల్ పార్వతీదేవిగా కనిపిస్తున్నారని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అధిక భాగాన్ని న్యూజిలాండ్‌లో చిత్రీకరించారు. అక్కడే ఈ సినిమా షూట్ చేయడానికి గల కారణాన్ని చెన్నైలో జరిగిన ప్రెస్‌మీట్‌లో చిత్రబృందం తెలియజేసింది. "ఈ చిత్ర కథ మూడో శతాబ్ద కాలం నాటిది. ఆనాటి ప్రకృతి రమణీయతను చిత్రంలో చూపించాల్సి ఉండడంతో న్యూజిలాండ్‌లో చిత్రీకరణను చేపట్టాం" అని చెప్పింది.

## 'పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్'
### కన్నీళ్లు వచ్చేశాయి : అల్లు శిరీష్



**హైదరాబాద్:** అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిం చిన చిత్రం 'పుష్ప 2 ది రూల్. రష్మిక కథానాయిక. డిసెంబర్‌లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించి ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడీ చిత్రం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా అందుబాటులో ఉంది. రీలోడెడ్ వెర్షన్‌కు మరో నాలుగు నిమిషాలు జత చేసి మొత్తం 3.44 గంటల నిడివితో విడుదలైంది. తాజాగా దీనిని అల్లు శిరీష్ వీక్షించారు. థియేట్రికల్ వెర్షన్‌లో మిస్ అయిన కొన్ని సన్నివేశాలు ఇందులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రీలోడెడ్ వెర్షన్ తనకెంతో నచ్చిందని పేర్కొన్నారు. క్లైమాక్స్ సీన్‌లో పుష్పరాజ్‌ను తన సోదరులు ఆలింగనం చేసుకున్న ఫొటో షేర్ చేస్తూ.. "పుష్ప 2'.. రీలోడెడ్ వెర్షన్ చూస్తుంటే హై ఫీల్ వస్తోంది. సినిమా పూర్తయ్యేసరికి కన్నీళ్లు వచ్చేశాయి. థియేట్రికల్ వెర్షన్‌లో మిస్ అయిన లింక్స్ అన్నీ ఈ రీలోడెడ్ వెర్షన్‌లో కవర్ చేశారు" అని రాసుకొచ్చారు. 'పుష్ప ది రైజ్'కు కొనసాగిం పుగా 'పుష్ప 2 ది రూల్' సిద్ధమైంది. డిసెంబరు 5న 3 గంటల 20 నిమిషాల నిడివితో ఇది విడుదలైంది. సం క్రాంతి తర్వాత అదనంగా మరో 20 నిమిషాల సన్నివే శాలను జత చేసి 'పుష్ప 2 రీ లోడెడ్ వెర్షన్' ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో సినిమా నిడివి దాదాపు 3 గంటల 40 నిమిషాలు అయింది. ఓటీటీలో విడుదల సందర్భంగా ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తూ మరో నాలుగు నిమిషాల నిడివి పెంచారు. దీంతో ఈ సినిమా ఓటీటీలో 3.44 గంటల నిడివితో అందుబాటులో ఉంది.

## ఓటీటీలో వచ్చిన ఐదేళ్లకు థియేటర్‌లోకి
## సిద్ధూ జొన్నలగడ్డ చిత్రం



సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా కెరీర్ ఆరంభించిన సమయంలో నటించిన చిత్రాల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' ఒకటి. రవికాంత్ పేరేపు దర్శకుడు. రానా దగ్గుబాటి సమర్పణలో సురేశ్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కింది. శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలినీ కథానాయికలుగా నటించారు. విభిన్న ప్రేమకథా చిత్రంగా రూపుదిద్దుకున్న ఈ సినిమా కరోనా కారణంగా 2020లో ఆహా వేదికగా విడుదలై యువతను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాతో సిద్ధూ యూత్‌లో ఫాలోయింగ్ సొంతం చేసుకున్నారు. కాగా, ఇప్పుడు ఈ చిత్రం థియేటర్ రిలీజ్‌కు రంగం సిద్ధమైంది. ప్రేమికుల రోజును పురస్కరించుకొని ఫిబ్రవరి 14న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. అయితే ఈసారి 'ఇట్స్ కాంప్లికేటెడ్' పేరుతో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం స్పెషల్ వీడియో షేర్ చేసింది. రానా – సిద్ధూ జొన్నలగడ్డల సరదా సంభాషణతో ఈ వీడియో సినీ ప్రియులను ఆకట్టుకునేలా ఉంది.

## నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె : నిధి అగర్వాల్




అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



## చేనేత కళాకారులపై సినిమా
### హత్తుకునేలా 'ది అవార్డ్ 1996' ట్రైలర్

చేనేత కళాకారుల జీవితం ఆధారంగా భూదాన్ పోచంపల్లికి చెందిన దర్శకుడు బడుగు విజయ్‌కుమార్ తెరకెక్కించిన చిత్రం 'ది అవార్డ్ 1996'. ఎంతో కష్టపడి పనిచేసే కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారన్నది ప్రధానంగా చూపించబోతున్నారు. శివరామ్ రెడ్డి, మన్నె సాయి చందన రెడ్డి, మాచర్ల కృష్ణ తదితరులు ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత సురేశ్ బాబు ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ ఆకట్టుకుందంటూ చిత్ర బృందాన్ని అభినందించారు. "చేనేత కళాకారులు, వారి సమస్యలను సమాజానికి చూపించాలనుకోవడం అభినందనీయం" అని అన్నారు.

## గ్రామీ అవార్డులో సత్తాచాటిన భారత సంతతి మహిళ



సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అందించే 67వ 'గ్రామీ అవార్డుల' ప్రదానోత్సవం అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ సంగీత దర్శకులతో పాటు సింగర్స్ హాజరై సందడి చేశారు. ఇక ఈ అవార్డు వేడుకలలో భారత సంతతికి చెందిన ఇండో–అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ అవార్డు అందుకుంది. చంద్రిక రూపొందించిన 'త్రివేణి' అనే ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్‌కి గాను పాప్ సింగర్ షకీరా అవార్డును అందుకోగా.. ఉత్తమ డ్యాన్స్ పాప్ రికార్డింగ్ విభాగంలో చార్లీ అవార్డును దక్కించుకుంది.